www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శనివారం 08.03.2025

**విలేఖరులు కావలెను**




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రెజకీయాలు, సామాజిక
అంశలపై అవగాహన ఉండి..
రెయగల వెరికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- 3 నెలల్లో రూ.21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసింది మా ప్రభుత్వమే
- సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉంది

2లో

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



ఇండియా టుడే సదుస్సులో రేవంత్‌రెడ్డి



2లో

## ఆర్టీసీ ఉద్యోగులకుశుభవార్త

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో 2.5 శాతం డిఏతో ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి

మిగతా 2లో

## 21 మంది ఐపీఎస్ ల బదిలీ

- ఓ అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు కూడా

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ లు బదిలీ అయ్యారు. అందులో ఓ అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలతో పాటు ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థాన చలనం కలిగింది. మిగిలిన 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అధికారుల పనితీరు ఆధారంగా బదిలీలు జరిగాయి. ఇందులో అడిషనల్ డీజీపీగా అనిల్ కుమార్, రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా, వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ. కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయిచైతన్య, కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహజన్, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, భువనగిరి డీసీపీగా అక్షాన్ష్ యాదవ్, సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్, సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్, వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్, సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి, సూర్యాపేట ఎస్పీగా నరసింహ, సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు,




సీఐడీ ఎస్పీగా పి.రవీందర్, స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పీగా వై.సాయిశేఖర్, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా చేతన బదిలీ అయ్యారు .



## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మంత్రి పొన్నం ప్రభాకర్ పై బీజేపీ మండల నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోని దమ్ముంటే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు గానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలో గానీ ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని కాంగ్రెస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. అంతేకానీ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచామని, తెలంగాణ కోసం వీర పోరాటం చేసిన మంత్రి పొన్నం పై వ్యంగ్యంగా స్థాయికి మించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలయ్య, మండల మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు గనవేని కొమురయ్య, బొల్లంపల్లి రమేష్, చిట్కూరి రామ చంద్రం సీనియర్ నాయకులు ఎదులాపురం తిరుపతి, గొల్లపల్లి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాష, ఎన్ఎస్ఈ నాయకులు పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్స్, డిక్షనరీల పంపిణీ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం విద్యార్థిని, విద్యార్థులకు 10వ తరగతి ఎగ్జామ్ రాయడానికి పరీక్ష ప్యాడ్స్, పెన్నులను, కంపాస్ బాక్స్ లను ఈదులకంటి రిషిత్ రెడ్డి జయంతి సందర్భంగా అతడి జ్ఞాపకర్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి చేతుల మీదగా కుటుంబ సభ్యులు అందేశారు. మారవేణి చంద్రశేఖర్ ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, దావీద్, ఆనంద్ కుమార్, సురేష్, సంజీవ్, శ్రావణ్, రిషిత్ రెడ్డి స్నేహితులు దీక్షిత్, సంతోష్, సాయి శివ, అభి, ఆశిష్ పాల్గొన్నారు.



## అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

### మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రస్తుతం మహిళలు అన్నిరంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ సూచించారు. జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతి రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరో వైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**మోదీ కుల గణన చేయాలి..**

మోదీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు.

సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.

**తెలంగాణలోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువ..**

కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

▸▸ మొదటిపేజీ తరువాయి

వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు చెప్పారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీంతో ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మదిలో నుండి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం అమలులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికుల అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతి పదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ ప థకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా మొదటి దశలో 150 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## మహిళా కార్మికులకు సన్మానం

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలం ఎల్కుర్తి హవేలీ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ బాబు అధ్యక్షతన గ్రామస్థాయి ఉద్యోగులు, మహిళలను శాలువులతో సన్మానించారు. మహిళలు అన్ని స్థానాల్లో రాణించాలి హరిప్రసాద్ బాబు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కూడా పాక నరేష్, డాక్టర్ వైదం రాజు, డాక్టర్ సూర్యపల్లి సతీష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమ్మయ్య, జెడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ సతీష్, ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ బి అరుణ, తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
శనివారం 08.03.2025 General News

# ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలి

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్



**కలంజ్యోతి, మంచిర్యాల :** ఎల్ఆర్ఎస్2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లించేందుకు ప్రజలం దరికీ తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతితో కలిసి ఎంపిక చేయబడిన జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ ఆయా జిల్లాలో అనుమతి లేని లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారి డాక్యుమెంట్లు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్ 2020 పథకానికిక సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేస్తామన్నారు. రుసుము చెల్లింపుదారులు సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పరిష్కరించి రుసుము చెల్లింపు ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. కార్యమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సబ్‌రిజిస్ట్రార్లు ప్రియాంక, సాయికుమార్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.




## బీవీఆర్ఐటీలో డాక్టర్ రెడ్డీస్ ఎస్ఎంటీ 36వ బ్యాచ్ కి వీడ్కోలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ లోగల బీవీఆర్ఐటీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సెల్ఫ్‌మేనేజ్‌మెంట్ ట్రైనీస్ (ఎంఎంటీ) 36వ బ్యాచ్ వీడ్కోల్ కార్యక్రమాన్ని బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు 45 రోజులు శిక్షణను అందించారు. ట్రైనీలకు పరిశ్రమలో పనిచేయడానికి అవసరమైన ముఖ్యమైన ప్రాథమిక అంశాలను బోధించారు. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నుండి ప్రముఖ అతిథులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధు బాబు మాట్లాడుతూ వృత్తిపరమైన జీవితంలోని తొలి ఐదు సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే, భవిష్యత్తులో విజయవంతమవుతారని సూచించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భాను రాధిక విద్యార్థులకు మనస్సుని, భావోద్వేగాలను నియంత్రించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఇది జీవితంలో విజయానికి దోహదపడుతుందని తెలియజేశారు. ట్రైనీలు డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఉద్యోగులను మరియు అధ్యాపకులను సత్కరించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు వంటి కార్యాక్రమాలు వేడుకను మరింత విశేషంగా తీర్చిదిద్దాయి. ఈ కార్యక్రమానికి హిమాంషు, సతీష్ కుమార్, నీలిమా కులకర్ణి, కేవీ మోహన్ రావు, షాలిని మన్‌హాస్, అచ్చుత రామరాజు హాజరయ్యారు. బీవీఆర్ఐటీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డాక్టర్ మధుబాబు, డాక్టర్ పి.విష్ణు, కెమికల్ ఇంజినీరింగ్ డాక్టర్ భాను, రాధిక ఇతర కెమికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## కనీస ధరల చట్టం కోసం నిరసన

**కలంజ్యోతి, నిర్మల్:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటం కొనసాగిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందిరామయ్య అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కనీస మద్దతు ధరల చట్టం అమలు చేయాలని కోరుతూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగం నడ్డి విరుస్తూ వ్యవసాయ రంగ మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు. రైతాంగం 13 నెలల పాటు ఢిల్లీ రహదారులపై ధర్నాలు చేసి సాధించిన మూడు చట్టాల రద్దును దొంగ దారిలో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో తీసుకొని రావడం చూస్తుంటే మోడీ ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తున్నదో తెలుస్తున్నదని విమర్శించారు. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధరలు దొరకక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే మద్దతు ధరల చట్టం కోరినా వీటి గురించి పట్టించుకోని మోడీ కార్పొరేట్ల కోసం మాత్రం వేగంగా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేసే వరకు రైతాంగం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూతన్ కుమార్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి జె రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, నాగెల్లి నర్సయ్య, భూక్యా విలాస్, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు

### కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ, టీజీఏటీడీసీ, భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, ఐ కార్డ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సీసీ రోడ్లు, ఇతర నిర్మాణ పనులతో పాటు ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఏటీడీసీ ప్రాజెక్టు అధికారి ఎ.శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం.దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి, ఐ, కార్డ్ ఏఈఈజీ విజయ్ భాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రుడికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**కలంజ్యోతి, కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చొక్కల సాయి కుమార్ అనే యువకుడు మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్షతగాత్రుడికి చికిత్స నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయం అందజేయగా ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి శుక్రవారం నగదు ను బాధితునికి అందజేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆసుపత్రి యాజమాన్యం తో మాట్లాడి బాధితుడికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



## ఉద్యోగులకు భద్రత కల్పించాలి

**కలంజ్యోతి, జగిత్యాల :** ఉద్యోగుల జాబితా సవరణ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి ని కలసిన పంచాయతీరాజ్ ఉద్యోగులు విన్నవించారు. పంచాయితీ రాజ్ శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుల సీనియార్టీ జాబితాలో కొత్తగా వచ్చిన వీఆర్వో, వీఆర్ఏ లను చేర్చడం వలన గతంలో సీనియర్ గా వున్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని పంచాయతీరాజ్ ఉద్యోగులు వివరించారు.

4
కలంజ్యోతి
General News శనివారం 08.03.2025



## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సింగ్ లోని పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయాకృప ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంచాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ దుబ్బాక కో కన్వీనర్ గోవింద ఓబీసీ మోర్చా బాధ్యులు గణేష్, కొండల్ రావు, సత్యపాల్ రెడ్డి, చంద్రశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్, నరేష్, లక్ష్మణ్, రమేష్, గురుపాదం, లింగారెడ్డి, నరసింహులు, సత్యం, సందీప్, నితిన్ పాల్గొన్నారు.



## ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ

**కలంజ్యోతి, తుంగతుర్తి :** నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో పాఠశాలలో చదువుకున్న 2003 2004 పదవ తరగతి పూర్వ విద్యార్థి పండి నరేష్ (లాయర్) తండ్రి దశరథ శుక్రవారం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మస్నూద్, హిందీ పండిట్ రమేష్, గ్రామ యువజన నాయకులు సంపతి నర్సయ్య, పంది వేణు, ఎర్ర అశోక్, కొమిరె పవన్, పండి ప్రభాకర్, బోడ బాలు, పండి నరేష్, పరశురాం, మురళి పాల్గొన్నారు.



## దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచడం సిగ్గుచేటని, జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నంగునూరులో జరిగిన ఘటన ఇక ముందు మరెక్కడ జరగకూడదని, దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్ డిమాండ్ చేశారు. విగ్రహాల పరిరక్షణకు ఒక ప్రత్యేకమైన చట్టాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లన్న, హుస్నాబాద్ మండలం అధ్యక్షులు బెజంకి బాబు, హుస్నాబాద్ మండలం ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకన్న, భీమదేవరపల్లి మండల నాయకులు ఎర్ర కార్తీక్, బెజ్జంకి వంశీ, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకుడు ఏలేటి

### మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

- ఆయిల్ పామ్,అమృత్ స్కీం పనులకు అడ్డంకులు
- 10న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు తాను ఎంతో కృషి చేస్తే ప్రస్తుత నిర్మల్ ఎమ్మెల్యే అభివృద్ధి అడుగంటిందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో చేపట్టిన పనులకే కొబ్బరికాయలు కొడుతూ కాలక్షేపం చేస్తున్నాడని ఆరోపించారు. ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది 15 మాసాలు గడుస్తున్నా నియోజకవర్గంలో చిల్లి గవ్వ అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. ఎమ్మెల్యే అనుచరులే సండే ఎమ్మెల్యే అని ఆరోపించేవారని, ఇప్పుడు నెలలో రెండు రోజులు మాత్రమే నిర్మల్లో ఉంటున్నాడని ప్రజలే ఆరోపిస్తున్నారని మంత్రి అన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు**

నిర్మల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మహేశ్వర్ రెడ్డి శాసనసభ పక్ష నేతగా హైదరాబాద్ కే పరిమితం కావడంతో నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని అన్నారు. తాను పదేళ్లు మంత్రి పదవిలో కొనసాగినప్పటికీ ఎప్పటికీ నిర్మల్ ప్రజలకు అందుబాటులో ఉన్నానని ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న సమస్య ఎదురైన ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. తప్పుడు వాగ్దానాలతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేపట్టకపోగా జరగాల్సిన అభివృద్ధి పనులకు అడ్డుకట్ట వేయడం వల్ల నిర్మల్ నియోజకవర్గం తిరోగమన దిశలో ఉందని మాజీ మంత్రి ఆరోపించారు.

**అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అడ్డంకులు**

నిర్మల్ నియోజకవర్గం లో చేపట్టే అనేక అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అడ్డంకిగా మారాడని మాజీమంత్రి ఆరోపించారు. పాక్పట్లలో నిర్మించగలపెట్టిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, అమృత్ స్కీం,చెక్ డ్యాం, టూరిజం పనులకు నిర్మల్ ఎమ్మెల్యే అడ్డంకులు సృష్టిస్తున్నాడని మాజీ మంత్రి అల్లోల ఆరోపించారు. ఏడాది లోపు ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చే సమయం ఆసన్నమైందని, ఫ్యాక్టరీ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నిర్మల్ నియోజక వర్గంలో నాలుగు వేల ఎకరాల్లో 1600 మంది రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేస్తున్నారని అన్నారు. ఈ ఏడాది ఆఖరి వరకు పంట చేతికి వస్తుందని, ఇప్పటివరకు ఫ్యాక్టరీ పనులు ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే అడ్డుపడడం వల్లే ఫ్యాక్టరీ పనులు ప్రారంభం కావడం లేదని అల్లోల ఆరోపించారు.

**10న ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా**

ఆయిల్ పామ్ రైతులతో ఈ నెల 10న ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. పాక్ పట్లలో నిర్మించ తలపెట్టిన ఆయిల్ ఫామ్ పనుల కు ఎన్వోసీ రాకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఈ విషయమై ఆర్డీవో కార్యాలయం ముందు నియోజకవర్గంలోని ఆయిల్ పామ్ రైతులతో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్తానని అన్నారు. ధర్నా కార్యక్రమానికి నిర్మల్ జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులందరూ ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు.

# కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుకుంటాం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాసులు

**కలంజ్యోతి, గీసుకొండ :** కార్యకర్తలను కంటిరెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఎల్కుర్తిహవేలీ గ్రామ అధ్యక్షుడు నల్ల సురేష్‌బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడారు. పార్టీ జెండా మోసినోళ్లకు, కార్యకర్తలకు ముళ్ళు దిగిన నోటితో తీస్తామని తెలిపారు. కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొంతకాలంగా వేరే పార్టీ నుంచి వచ్చి కాంగ్రెస్ లో ఉండి పార్టీకి చెడ్డ పేరు చేస్తున్న వీరగాని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లుత తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ లోపరంగా ఒప్పంద కుదుర్చుకొని కాంగ్రెస్ కార్యకర్తలను మోసం చేస్తున్న కారణంగా పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ భీమగాని సౌజన్య రామచందర్, పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల రుద్రప్రసాద్, మండల సమన్వయ కమిటీ మెంబర్ వాంకుడోత్ గోపాల్, దూల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి సాంబరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలంజ్యోతి 5
శనివారం 08.03.2025 General News

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అవగాహన

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఎంపీడీవో, ఎంపీఓ, సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి మండల వారిగా ఆరా తీశారు. కచ్చితంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. లే అవుట్ క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలని అనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ రాయితీ ఇచ్చిందన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఏమైనా సలహాలు ఇబ్బందులు ఉన్నా కాల్ సెంటర్ లో సంప్రదించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డీపీఓ మధన్ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణుల వివరాలను నమోదు 100 శాతం నమోదు చేయాలన్నారు. అందరికీ టీడీ వ్యాక్సిన్ వేయవలెనని తెలిపారు. గర్భవతిగా నమోదైనప్పటినుండే గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్ లో డెలివరీలకు ప్రోత్సహించవలనని తెలిపారు. ఎక్కువగా సహజ ప్రసవాలు చేసినట్లయితే తల్లి బిడ్డల ఆరోగ్యంగా బాగుండి త్వరగా పనులు చేసుకోగలుగుతారని తెలిపారు.



వైద్యాధికారులు ఈ విషయం మీద ఎక్కువ శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి కె ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సమీయుద్దీన్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్య అధికారులు అన్ని రకాల సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



## వంట చేస్తుండగా పేలిన సిలెండర్

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణంలోని టీఆర్‌నగర్ కాలనీలో వంట గ్యాస్ సిలిండర్ పేలి మంటలు అంటుకొని అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం టీఆర్ నగర్ లోని మదర్ సాంఅరబిక్ పాఠశాల ముందు గల ఓ ఇంట్లో వంట చేస్తుండగా సిలిండర్ కు మంటలు అంటుకుని అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అనుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎదురుగా ఉన్న పాఠశాల సమీపంలో ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో వస్తువులు కలిపోగా రూ.20 వేల ఆస్తి నష్టం జరిగి ఉండచ్చునని ప్రాథమిక అంచనా వేశారు. తక్షణమే స్పందించి అగ్నిమాపక సిబ్బందిని స్థానికులు అభినందించారు. ఎస్ఎఫ్ఓ కృష్ణకాంత్, ఎల్ఎఫ్ జీ మధు, ఆపరేటర్లు వెంకటేశ్వర్లు, సుధాకర్, ఫైర్ మ్యాన్ ఎం వేణు, ఎం రాజేందర్, జే వేణుగోపాల్ ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, జగిత్యాల :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీఆర్టీయూ జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదవి విరమణ చెందుతున్న శశికళ స్కూల్ అసిస్టెంట్ సోషల్ జెడ్పీహెచ్ఎస్ మోతే, జయప్రద స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్పీహెచ్ఎస్ మెట్పల్లి (బాయ్స్ ) లని సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు వుజగిరి జమున రాణి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాదక్షులు వసంత, అనిత, చందన, రాష్ట్ర కార్యదర్శి అనూజా, జిల్లా అసోసియేట్ అద్యక్షులు ప్రశాంతి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల అధ్యక్షులు విద్యాదేవి, కార్యదర్శి పద్మ, సునీత, సరోజన, తరంగిణి, నాగరాణి, సుజాత, శ్రీలత, రచన, రజనీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ అవమానిస్తే సమాజాన్ని అవమానించినట్లే

### జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**కలంజ్యోతి, జగిత్యాల :** భవిష్యత్ కి బాట చూపిన అంబేద్కర్ అవమానిస్తే యావత్ సమాజాన్ని అవమానించినట్లే అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండలం, నాగునూర్ గ్రామంలో కొందరు వ్యక్తులు బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి అవమానించేలా చెప్పుల దండ వేసి అవహేళన చేసిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ చర్య దేశాన్ని, యావత్ సమాజాన్ని అవమానించడమేనని, ఇది కేవలం విగ్రహానికే కాదు, అంబేద్కర్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికి, సమానత్వ స్వరూపానికి తీవ్ర దుర్మార్గమైన దాడి అని దుయ్యబట్టారు. పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ప్యాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు , నాయకులు గంగారెడ్డి, మదన్, శంకర్, బద్రి, గంగాధర్ ,మధు, లక్ష్మణ్, పరమేష్, రాజా, నర్షు, శంకర్, బహుజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వంతోనే నిర్లక్ష్యంతోనే ఎండిపోయిన చెరువులు

### జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత

**కలంజ్యోతి, జగిత్యాల :** కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువులు పూర్తిగా ఎండి పోయాయని జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలో ఎండిపోయిన ఉప్పుకుంట చెరువును నాయకులు, రైతులతో కలిసి వసంత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నిరంధించిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే పొలాలకు నిరంధించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు ఆనందరావు, నాయకులు కమలాకర్ రావు, రావి, రాజు, తిరుపతి, మహేష్, గంగారెడ్డి, శంకర్, సురేష్, హరీష్, యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు

## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రంలోని ధర్మపురిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈనెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉత్సవాల్లో ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, కోనేరు, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘుచందర్, సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, ఉమసాగర్ ఉన్నారు.




# మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ

## మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి

**కలంజ్యోతి, జగిత్యాల :** మహిళ స్త్రీశక్తి స్వరూపిణీ అని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్స్ లో 'మహిళా శక్తి మాన్' పురస్కార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతి రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. అనంతరం పలువురికి మహిళా శక్తి మాన్ పురస్కారం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీవీ సూర్యం, గుండేటి రాజు, సందీప్ రావు, శృతి, ఉష, సునీత, కళాకారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో ఉన్నతంగా ఎదగాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్




**కలంజ్యోతి, నిర్మల్ :** మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ చౌక్ నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా ఊపి ప్రారంభించారు. బేటి బచావో బేటి పడావో, మహిళా సాధికారత నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ స్వశక్తితో జీవి తంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. ప్రత్యేకంగా నిర్మల్ జిల్లాలో ఉన్నత స్థాయిలో అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఇది చాలా గొప్ప విషయమని తెలిపారు. జిల్లాలో జీవితంలో మహిళల ప్రాము ఖ్యతపై పురుషులతో వ్యాసరచన పోటీలను నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక, ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఏసీడీపీఓలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీ శ్వర్ గౌడ్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, మెప్మా పీడీ సుభాష్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ సరిత, ఎస్ హెచ్ జి మహిళలు, ఎన్ సీసీ విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ఎఎన్ఎం, ఆశాలు, మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల పక్షానే పోరాడాలి

## జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్

## 'ఏఎన్ అడ్వకేట్' కార్యాలయం ప్రారంభం



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ లో అడ్వకేట్స్ ఆమని నరేష్ దంపతులు ఏర్పాటు చేసిన ఏఎన్ అడ్వకేట్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె జగన్ ముఖ్య అతిథిగా హాజరై అడ్వకేట్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం లాయర్లను ఆశ్రయించే బాధితులకు న్యాయం జరిగేలా కేసులను వాదించాలని జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు, జర్నలిస్టులు డప్పు రామస్వామి, తొండ వెంకట్, ఎంహెచ్ డీ రాష్ట్ర అధ్యక్షుడు మర్మముల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషాపాక యాదగిరి, దుర్గయ్య, బీసీ సంఘం నాయకులు సుధాకర్, ప్రవీణ్, వేణు, ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.








# కారాదు ఒక్కరోజు సంబురం

## నేడు మహిళా దినోత్సవం

ఈ రోజు నేనే కాఫీ పెట్టిస్తానని చెప్పి భర్తే కాఫీ పెట్టివ్వచ్చు. ఇదిగో మీ దినోత్సవ సంబురాన కొత్త చీర తెచ్చానని అపురూపంగా అందిచ్చవచ్చును. మహిళకు ప్రత్యేక ఉత్సవాలను జరిపి, ఆటలాడించి, పోటీలు నిర్వహించి, బహుమతులు పంచి, స్త్రీ గొప్పతనాన్ని వేనోళ్ల పొగడనూవచ్చు. నింగికెత్తి పొగడొచ్చు. కానీ, ఒకరోజు గడిచి పోతుంది. మళ్లీ కథ మామూలే. చాకిరి యధావిధి, సాధింపులూ, హీనపు మాటలూ, సంప్రదాయ తలపోతలు..... అడవి గీత దాటి చెడిందనే అపవాదులూ గట్రా అన్నీ కొనసాగుతూనే ఉంటాయి. వేధింపులూ, అత్యాచారాలు, హత్యలు, కుల దురహంకార హత్యలు షరా మామూలే. కొన్నేండ్లుగా జరుగుతున్నదిదే. మహిళకు ఉత్సవం చేయాల్సిందే. శతాబ్ద కాలంగా ఎదిగిన మహిళల అడుగులను కొనియాడుతూ ప్రేరణ పొందాల్సిందే.! కానీ, స్త్రీల పట్ల సమాజ ఆలోచనలు, అభిప్రాయాలూ మారలేదు. మహిళలు పొందిన ప్రగతి ఏదైనా ఉందంటే, అది వారు దశాబ్దాలుగా పోరాడి సాధించు కున్నదే అసలు మహిళా దినోత్సవం?! శ్రామికులుగా వారి హక్కుల కోసం వాళ్లే చేసిన పోరాటంలోంచే ఉద్భవించింది.

'మహిళలు చరిత్రను తిరగ రాస్తారు'అపుడెపుడో గురజాడ చెప్పాడు. అందుకేనేమో వాళ్లను చట్టసభల్లోకి అడుగు పెట్టనిస్తలేము. అసలు కలాన్ని కాగితాలనూ దక్కనివ్వటం లేదు. దేశంలో మహిళల అక్షరాస్యత, పురుషుల కంటే తక్కువ. ఏడు దశాబ్దాలుగా అతివల ఎదుగుదలకు అడ్డంకిగా మారిన మహిళా బిల్లుకు బీజేపీ ఆమోద ముద్ర వేసింది. మహిళల రక్షణకు 'బేటీ బచావో బేటీ పడావో' వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒక్క హిందు మహిళా లోకానికే కాకుండా ముస్లిం ఆడపడుచులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 'ట్రిపుల్ తలాక్ 'ను తొలగించి వారి జీవితాలకు భరోసా కల్పించారు. ఆ ఘనతను మోదీ ప్రభుత్వం సొంతం చేసుకున్నది. లౌకిక పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ ముస్లిం మహిళలు పడుతున్న ఇబ్బందులను ఏనాడూ గుర్తించలేదు.

'అతివల అంటే ఆకాశంతో సగం' అంటుంటారు. నిజానికి ఆధునిక సమాజంలో వారు పురుషులతో సమానంగా బాధ్యతలు, విధులు నిర్వర్తిస్తున్నారు. అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తునారు. డాక్టర్, యాక్టర్ , కలెక్టరు, మినిస్టర్, నీవు అధిరోహించని పదవి, పర్వతం లేదు. పురుషులతో పోల్చితే మహిళల బాధ్యతలు అత్యంత క్రియాశీలమైనవి. ఎందుకంటే సంసారిక జీవన గమనంలో కుటుంబాన్ని చక్కదిద్దేది, పిల్లల ఆలనా పాలన 80 శాతం వారే చూసుకుంటారు. పురుషుడి జీవనశైలిలో భాగంగా ఆదాయాన్ని సమకూరుస్తూ.. ఆధిపత్యాన్ని చెలాయిస్తూ ఉంటారు. కానీ, పిల్లలను సర్దుబాటు చేయడం, ముఖ్యంగా ఆడపిల్లలను పెంచి పెద్ద చేయడంతో తల్లి పాత్ర వర్ణించలేనిది. తండ్రి ఎంత గొప్పోడైనా.. ఆయన పాత్ర పరిమితమే. బాధ్యతాయుత ఒక గృహిణిని పరిశీలిస్తే.. ఉదయం సూర్యోదయం కంటే ముందే మేల్కొని ఇంటి, వంట, వారి శ్రీవారు, పిల్లలను విధులు, స్కూల్ కు సిద్ధం చేయాలి. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ లోకి బాక్స్ లు రెడీ చేయాలి. ఆమె కూడా ఉద్యోగస్తురాలైతే ఆమె కూడా వారితో పాటే వీటన్నింటినీ సిద్ధం చేసుకుని విధులకు వెళ్లాలి. సాయంత్రం వచ్చాక మళ్లీ ఇంటి, వంట పని, కుటుంబ బాధ్యతలు సరాసరే. కుటుంబ పెద్ద మాత్రం సాయంత్రం ఇంటికి రాగానే హాయిగా విశ్రాంతి తీసుకుంటుంటారు. దీంట్లో మహిళకు ఎక్కడైనా విశ్రాంతి దొరుకుతుందా.? ఉద్యోగంలోనైనా ఆదివారం ఉంటుందేమో. కానీ, కుటుంబానికి పిల్లలకు సెలవు రోజు అంటూ లేదు. సమాజంలో కుటుంబ గౌరవం పెరగాలంటే పిల్లలకు హుందాతనాన్ని నేర్పడం సహా ఎన్నో పనులు చేయాల్సి ఉంటుంది. ఇదే గృహిణి బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే జంకే పరిస్థితి ఉంటుంది.

శ్రామికుల హక్కుల సాధన పోరాటం నుండే సమానత సాధనకు మార్గం పడుతుంది. వ్యక్తిగత స్వేచ్ఛతో పాటుగా ఉద్యమ స్వేచ్ఛ సాధిస్తేనే మహిళా సాధికారత సఫలమవుతుంది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే విప్లవ విజయాల నుండే మహిళల సమానతకు అంకురార్పణ జరిగిందనేది అవగతమవుతున్నది. మన సమాఇంటోనూ సాంస్కృతికమైన, సామాజికమైన ఉద్యమ ప్రస్థానంలో సగభాగంగా ఉన్న మహిళలు పాల్గొనడం ద్వారానే ఈ దినోత్సవం ఆశించిన లక్ష్యాలను సాధించగలుగుతాము. నేటి ఆధునిక మహి ళలు సైతం ఎంత ఆధునిక విద్యను, విజ్ఞానాన్ని ఆర్జించినప్పటికీ ఆచరణలో మాత్రం వెనకడుగు వేస్తున్నారు. ఒక్క మహిళలే కాదు. యువత కూడా అదే ధోరణిలో ఆలోచిస్తున్నారు. అది మారాల్సిన అవసరం ఉన్నది.

ముందుగా స్త్రీ మూర్తికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉన్నది. దేశ వ్యాప్తంగా మహిళలపై ఎన్నో ఆకృత్యాలు చోటు చేసుకుంటున్నాయి. ఆ దిశగా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు చేయాలి. ఫోక్సో తరహాలోనే మహిళల కేసులను త్వరగా పూర్తి చేసేలా చట్ట సవరణలు చేయాలి. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలి. పాఠశాల విద్య బోధనలోనే మహిళల పట్ల గౌరవం పెంపొందే విధమైన స్ఫూర్తిగాథలు, పాఠాలు బోధించాలి. సామాజిక భద్రత, విద్య, ఉపాధి అవకాశాలు స్త్రీని ఆత్మ గౌరవంతో బతికే విధంగా బాటలు వేస్తాయి. ఉపాధి కల్పిస్తే తన కాళ్ల మీద తాను బతకడంతో పాటు ఇంకొకరిపై ఆధారపడే అవకాశం లేకుండా పోతుంది. ఇదే సమయంలో కుటుంబానికి ఆర్థికంగా కూడా అండగా నిలిచినట్టు ఉంటుంది. ఇప్పటి అబ్బాయిలు కూడా తనకు రాబోయే జీవిత భాగస్వామి ఉద్యోగం చేస్తే బాగుండు అని భావిస్తున్నది. దాంతో ప్రభుత్వం ఆ దిశగా శరవేగంగా చర్యలు చేపడితే బాగుంటుంది. అటువంటప్పుడు మార్చి 8నే మహిళా దినోత్సవం అని జరపాల్సిన అవసరం లేదు. వారి జీవితాలు ఉన్నతంగా మారితే అదే నిజమైన 'మహిళా దినోత్సవం'.




మహేందర్ మండల

సీనియర్ జర్నలిస్ట్

7729 031 214


